# కలమల్ల గ్రామాన్ని తెలుగు దినోత్సవంగా గుర్తించాలి



**జమ్మలమడుగు,మార్చి31.అక్షర టైమ్స్:-** జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల మండలంలోని కలమల్ల గ్రామం తెలుగు చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన ప్రదేశంగా నిలిచింది. రేనాటి రాజుల కాలంలో నిర్మించబడిన చెన్నకేశవ ,ఆలయంలో తొలి తెలుగు శాసనం గుర్తించబడింది.ఈ చారిత్రక ప్రాముఖ్యతను గుర్తిస్తూ, 2024 ఆగస్టులో తెలుగు దినోత్సవాన్ని కలమల్ల గ్రామంలోని చెన్నకేశవ ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ముఖ్య అతిథిగా హాజరై తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. అనంతరం 2025 సంవత్సరంలో కూడా గ్రామస్తులే స్వయంగా తెలుగు దినోత్సవాన్ని నిర్వహించి తమ భాషపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో, 2026 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా కలమల్ల గ్రామాన్ని తెలుగు జాతి దినోత్సవ వేడుకల కేంద్రంగా గుర్తించి, రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరై కార్యక్రమాన్ని మరింత వైభవంగా చేయాలని వారు కోరుతున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకుడు ఈసముడు ఆదినారాయణ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి తప్పకుండా తెలుగు భాష దినోత్సవాన్ని కలమల్ల గ్రామంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## మహమ్మద్ గౌస్ వివాహ వేడుకలో పాల్గొని

**వధు వరులను ఆశీర్వదించినఎమ్మెల్సీ డీసీ. గోవిందరెడ్డి**



**పోరుమామిళ్ల,మార్చి31.అక్షర టైమ్స్:-** పోరుమామిళ్ల టౌన్‌కు చెందిన సయ్యద్ మహబూబ్ సయ్యద్, బీబీ జాన్ ల కనిష్ట పుత్రుడు చి. మహమ్మద్ గౌస్ , మల్లిక వివాహ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధం విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, ఎలిచెర్ల నాగ సుబ్బారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బోయిళ్ళ ఓబుల్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, హరిచంద్రారెడ్డి, షేక్ మస్తాన్, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, హుస్సేన్ పీరా, రుద్రవరం రాము, సద్దాం,రాళ్లపల్లి నారాయణ, పార్టీ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## చింతలపల్లే లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం చేసిన

**- మాజీ శాసన సభ్యురాలు కే. విజయమ్మ**

**- బద్వేల్ ఇంచార్జ్ రితీష్ రెడ్డి**

**- కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న**




**కలసపాడు,మార్చి31.అక్షరటైమ్స్:-** కలసపాడు మండలం చింతలపల్లి గ్రామంలో ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి వంతు ఆధ్వర్యంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవం కార్యక్రమం. చింతలపల్లి గ్రామంలో సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేసి రిబ్బన్ కటింగ్ చేసిన బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలోనే 300 కోట్లు పైగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టామన్న రితీష్ రెడ్డి. గత ప్రభుత్వ పాలకులు చేసిన తప్పిదాలన్నిటిని కూటమి ప్రభుత్వం ప్రక్షాళన చేసి బద్వేల్ నియోజకవర్గంలో నీ అన్ని మండలాలను అభివృద్ధి పథంలో తీసుకెళు_న్నామన్న రితీష్ రెడ్డి. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గురప్ప గారి పల్లెలో డీ.డీ.శ్రీనువాసులరెడ్డి ఆద్వర్యంలో పశువైద్య శిబిరం

**- పశువైద్య శిబిరములో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ**





**పోరుమామిళ్ల,మార్చి31.అక్షర టైమ్స్:-** బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో పోరుమామిళ్ల మండలంలోని గురప్పగారిపల్లి గ్రామం నందు ఉచిత పశు వైద్య శిబిరములో పాల్గొన్న ఛైర్మన్ నారిశెట్టి సుప్రజ .నియోజకవర్గ పరిధిలోని గురప్పగారిపల్లి గ్రామం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ శాఖ గ్రాంట్ నిధులతో పశు సంవర్ధశాఖ వారి సహకారంతో ఉచిత పశువైద్య శిబిరన్ని ఏర్పాటు చేసి పశువులకు చికిత్సలను చేయించి ఉచితంగా మందులను పంపిణి చేయించడము జరిగింది.కార్యక్రమంలో వెటెనరీ డీ. డీ. డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి , ఏ. డి డాక్టర్ చంద్రశేఖర్ , స్థానిక పశు వైద్య అధికారి డాక్టర్ బండి శ్రీనివాసులు రెడ్డి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టీడీపీ సీనియర్ నాయకుడు శెటమ్ ప్రతాప్ ,మార్కెట్ యార్డ్ సెక్రటరీ మురళి ,గురప్ప స్వామి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి ,మండల టీడీపీ సీనియర్ నాయకుడు పోరుమామిళ్ల చెరువు ఆయకట్టు మెంబెర్ తిరుమలశెట్టి సుబ్బారాయుడు , ఇతర నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు వైద్యులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు 'శిల్పా' భరోసా




**నంద్యాల,మార్చి31.అక్షర టైమ్స్:-** నంద్యాల పరిధిలోని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ లో పేదింటి మహిళలు స్వయం ఉపాధిలో రాణించి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో 217 మంది మహిళలకు 35 లక్షల 51 వేల రూపాయల రుణాలను బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పంపిణీ చేశారు. మహిళా స్వయం శక్తికి నంద్యాల శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చిరునామాగా మారుతోంది. పేద మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా ఈ బ్యాంక్ గత 13 ఏళ్లుగా నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఆర్థిక సంవత్సర ముగింపు వేళ, బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి చేతుల మీదుగా భారీగా రుణాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ కేవలం మహిళల కోసమే ఈ బ్యాంక్ నడుస్తోందని తెలిపారు. వేలాది మంది మహిళలు ఈ రుణాలతో స్వయం ఉపాధి పొంది, తమ కుటుంబాలకు అండగా నిలవడం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఏప్రిల్ నెల నుండి 5 వేల నుండి 25 వేల వరకు రుణ పరిమితిని పెంచినట్లు ప్రకటించారు, అలాగే భవిష్యత్తులో లక్ష రూపాయల వరకు పెంచేందుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు."మహిళలు ఒక ప్రణాళికాబద్ధంగా పొదుపు చేసుకోవాలని,



ఉన్న వనరులతోనే ప్రగతి సాధించాలన్నారు. పేదింటి మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలనేదే మా ఆశయం అని అందుకే అతి తక్కువ వడ్డీకే ఈ రుణాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, లక్ష్మీనారాయణతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు. రుణాల అందుకున్న మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సభ్యత్వంలో రికార్డుల మోత జనసేన పార్టీ శిరివెళ్ల మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్

**శిరివెళ్ల,మార్చి31.అక్షర టైమ్స్:-** జనసేన పార్టీ మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రికార్డుల మొత్త మోగించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు మండల కన్వీనర్ గా ఉంటూ పార్టీ అభివృద్ధికి నరేంద్ర యాదవ్ విశేష కృషి చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎన్ని కష్టాలు ఎదురైనా జనసేన పార్టీ సుప్రీం లీడర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనిదేల పవన్ కళ్యాణ్ పై ఉన్నటువంటి అపారమైన అభిమానాన్ని చాటుకుంటూ ప్రజల్లో పార్టీని విస్తృత పరిచేందుకు నరేంద్ర యాదవ్ విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా ఆళ్లగడ్డ నియోజకవర్గం లోనే అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేసి రికార్డుల మోత మోగించారు. నంద్యాల జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ మూడవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు కొణిదెల నాగేంద్ర బాబు మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు ఇరిగెల బ్రదర్స్ నుండి ప్రత్యేక అభినందనలు అందుకున్నారు. గత ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో భారీ విజయం సాధించిన జనసేన పార్టీ,అధికారంలో నేడు కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తూ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. శిరివెళ్ల మండల వ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ సిద్ధాంతాలను సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని విలేఖరులతో పేర్కొన్నారు.




# విద్యా రంగంలో అంజద్ బాషా సిద్ధిఖీ సేవలు చిరస్మరణీయం



**నంద్యాల,మార్చి31.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణంలోని ఎన్.జి.ఓ. కాలనీలో గల ఖలీల్ సిద్ధిఖీ ఎయిడెడ్ హైస్కూల్లో ఉర్దూ మున్షీగా సుదీర్ఘ కాలం సేవలందించిన అంజద్ బాషా సిద్ధిఖీ పదవీ విరమణ మహోత్సవం మంగళవారం పాఠశాల ప్రాంగణంలో అత్యంత ఘనంగా జరిగింది. 37 ఏళ్ల పాటు విద్యాబోధనతో పాటు సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషిని కొనియాడుతూ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం మరియు వివిధ



సంఘాల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అంజద్ బాషా సిద్ధిఖీ నవంబర్ 01, 1989 నుండి మార్చి 31, 2026 వరకు దాదాపు 37 సంవత్సరాల పాటు నిరంతరాయంగా విద్యా సేవలు అందించారు. వీరి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, "డాక్టర్ అబ్దుల్ హక్ స్మారక అవార్డు" తో గౌరవించింది. కేవలం ఉపాధ్యాయునిగానే కాకుండా, నంద్యాల జిల్లా ఇమాముల సంఘం మరియు మైనారిటీ సంఘాల సంస్కర్తగా సామాజికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా పేద ముస్లిం మహిళలకు ఉచిత వివాహాలు జరిపించడం, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల మేనేజర్ ఉ కరస్పాండెంట్ ముస్తాక్ మహమ్మద్ సిద్ధిఖీ మరియు ప్రధానోపాధ్యాయులు కే.ఎం. ఫసిహుద్దీన్ సిద్ధిఖీ మాట్లాడుతూ,అంజద్ బాషా తమ విజ్ఞానాన్ని, అనుభవాన్ని ఇన్నేళ్లపాటు విద్యార్థులకు పంచడం అభినందనీయమని కొనియాడారు. క్రమశిక్షణకు, అంకితభావానికి ఆయన నిలువుటద్దమని, ఆయన పదవీ విరమణ అనంతర జీవితం సుఖశాంతులతో, ఆరోగ్యంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంజద్ బాషా సిద్ధిఖీని దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# క్రికెట్ బెట్టింగ్ పై కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ మారుతి

**- క్రికెట్ బెట్టింగ్ చట్టవిరుద్ధం - ఆకర్షణీయమైన బెట్టింగ్ ప్రకటనలను నమ్మొద్దు**

**- యువత బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు - జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**- ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడిన, నిర్వహించిన, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తప్పవు**

**- పెద్దకడుబూరు మండలం ఎస్ఐ మారుతి హెచ్చరిక జారి**

**పెద్దకడుబూరు,మార్చ్31.అక్షర టైమ్స్:** ఐపీఎల్ 2026 క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభమైన నేపథ్యంలో మండలంలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడిన, నిర్వహించిన, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని పెద్దకడబూరు ఎస్సై మారుతి హెచ్చరికలు జారీ చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే గ్యాంగ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమాయక ప్రజలను, యువతను లక్ష్యంగా చేసుకొని అధిక మొత్తంలో డబ్బులు సంపాదించుకోవచ్చని ఆశలు చూపి ప్రలోభపెడుతూ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మారుతి మంగళవారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని, ఇది ఆర్థికంగా మరియు సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందని, మోసపూరితమైన ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్ లపై మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రికెట్ బెట్టింగ్ ల ద్వారా అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని తెలిపారు.




ముఖ్యంగా యువత బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు - జీవితాలు నాశనం చేసుకోవద్దు అని హెచ్చరించారు. ఆకర్షణీయమైన క్రికెట్ బెట్టింగ్ ప్రకటనలను నమ్మి అత్యాశకు పోకుండా యువత జాగ్రత్తగా ఉండాలని, శ్రమించకుండా వచ్చే డబ్బు వెనక అనేక నష్టాలు దాగి ఉన్నాయని గుర్తుచేశారు. బెట్టింగ్ కేసుల్లో ఇరుక్కొని యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. బెట్టింగ్ ఆశ చూపి అమాయక ప్రజలను మోసం చేస్తే, ఎలాంటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. యువత, విద్యార్థులు క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్లకుండా ప్రత్యేక పోలీస్ నిఘా ఉంచినట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ లు ఆడుతున్నట్లు గాని, నిర్వహిస్తున్నట్లు గాని తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయాల్ 112 కు లేదా 9121101156 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్


- ఎండకు ఎండుతు వానకు తడుస్తూ బస్టాండ్ లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- గొడుగులతో వినూత్న నిరసన చేపట్టిన సిపిఎం
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్




**బ్రహ్మంగారిమఠం,మార్చి31.అక్షర టైమ్స్:-** ప్రముఖ పుణ్యక్షేత్రం మైన బ్రహ్మంగారిమఠం లో బస్ షెల్టర్ లేక భక్తులు, గ్రామస్తులు, యాత్రికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారి ఇబ్బందులను గమనించి వెంటనే మఠం 5,రోడ్ల సెంటర్ లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మఠం 5,రోడ్ల సెంటర్ లో గొడుగులు, ధాన్యంపట్ట, నీడగా పెట్టుకుని వినూత్న ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తో కలసి వారు మాట్లాడుతూ..... భూత భవిష్యత్తు వర్తమాన కాలాలను తత్వాల ద్వారా ప్రపంచానికి తెలియజేసి కాలం మార్పును ప్రపంచానికి చూపిన యోగి, కులం గోడలను కూల్చిన భోగి శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారు సజీవ సమాధి వహించిన గొప్ప ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బ్రహ్మంగారి మఠం అని వారన్నారు. ఇటువంటి పుణ్యక్షేత్రంలో బస్సు షెల్టర్ లేక వివిధ రాష్ట్రాల నుండి దేశ విదేశాల నుంచి వచ్చే యాత్రికులు భక్తులు, మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు. మండల అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వంలో రొడ్ల వెడల్పు సందర్భంగా బస్ షెల్టర్ తొలగించారని త్వరలోనే మరో షెల్టర్ ఏర్పారుచేస్తామని చెప్పి సంవత్సరాలు గడిచాయని గత ప్రభుత్వం పోయి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని వారు గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే గారు బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని పత్రికా ముఖంగా తెలిపి నెలలు గడుస్తున్నాయని, షెల్టర్ ఏర్పాటు మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దీనికంతటికీ కారణం కూటమి నాయకుల మద్య ఉన్న వైరుధ్యాలు వ్యక్తిగత ప్రాకులాటే కారణమని సోషల్ మీడియాలో రోజువారి కథనాలు వస్తున్నాయని వారు గుర్తు చేశారు. షెల్టర్ లేని కారణంగా భక్తులు, యాత్రికులు టి అంగల్ల దగ్గర పండ్ల బండ్ల దగ్గర పందులు, ఆవులు, కుక్కలు, తాగుబోతులతో ఎండకు వానకు ఇబ్బందులు పడుతూ బక్తితో వచ్చిన వారు ఉసూరుమంటూ తిరుగు ప్రయాణం అవుతున్నారని వారు ఆవేదనవెళ్ళబుచ్చారు. వెంటనే ఎమ్మెల్యే గారు, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని తాత్కాలిక బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో భిక్షాటన ద్వారానైన బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవిందస్వామి, రెబ్బా నరసింహులు, రాహుల్, భాస్కర్, ఆంజనేయులు అరవింద్, దేవా గుర్రయ్య, రమణ,కేశవ, శ్రీనివాసులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గత వైసీపీ ప్రభుత్వంలో ఏ గ్రామంలోనైనా సిసి రోడ్డు వేశారా : బసిరెడ్డిరవీంద్రారెడ్డి

**పోరుమామిళ్ల,మార్చి31.అక్షర టైమ్స్:-** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో సిసి రోడ్డు వేసి గ్రామాలను అభివృద్ధి చేస్తుందని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రరెడ్డి అన్నారు. మంగళవారం కలసపాడు మండలం చింతలపల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమ సభలో ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వంలో కనీసం ఒక్క గ్రామంలోనైనా సరైన సిసి రోడ్లు వేశార అని ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చి 21 నెలల పాలనలో బద్వేల్ నియోజకవర్గంలో కేవలం సిసి రోడ్లకే 30 కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది అన్నారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ ద్వారా రైతుల అభివృద్ధి కోసం అనేక అంశాలు ఉన్నాయన్నారు. పంట పండించే ప్రతి రైతు ఈక్రాప్ తప్పనిసరి చేసుకుంటే ఏదైనా అనుకోని విపత్తు గాలి వాన మొదలైన ఏవి వచ్చినా రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందుతుందన్నారు. అదే ఈ క్రాప్ చేసుకోకపోతే ఎటువంటి పరిహారం రాదు అని తెలిపారు. అదేవిధంగా మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు చేయాలన్న ఈక్రాప్ తప్పనిసరి అన్నారు. బయట దళారుల వద్ద అమ్మకాలు చేసి రైతులు నష్టపోవద్దని మార్కెట్ యార్డ్ లో మంచి గిట్టుబాటు ధరలు ప్రభుత్వం కల్పించిందన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు రవీంద్రారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.




# ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం టెక్ కంపెనీల్లో విదేశీయులను తగ్గించే ప్లాన్!

హెచ్-1బీ వీసా అంటే లక్షలాది మంది భారతీయులకు అమెరికన్ కల. కానీ ఆ కలను నిజం చేసుకున్న వారికి ఇప్పుడు కొత్త సవాల్ వచ్చిపడింది. అమెరికన్ల కంటే తక్కువ వేతనానికి పని చేస్తున్నారంటూ హెచ్-1బీ వీసాదారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని సీరియస్‌గా తీసుకున్న ట్రంప్ సర్కార్.. మరో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. హెచ్-1బీ వీసా అంటే లక్షలాది మంది భారతీయులకు అమెరికన్ కల. కానీ ఆ కలను నిజం చేసుకున్న వారికి ఇప్పుడు కొత్త సవాల్ వచ్చిపడింది. అమెరికన్ల కంటే తక్కువ వేతనానికి పని చేస్తున్నారంటూ హెచ్-1బీ వీసాదారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని సీరియస్‌గా తీసుకున్న ట్రంప్ సర్కార్.. మరో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఈ కొత్త రూల్స్ అమలులోకి వస్తే విదేశీ ఉద్యోగులకు వచ్చే ప్రమాదం ఏంటి..? ఐటీ సంస్థల్లో విదేశీ ఉద్యోగులను తగ్గించి స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా అమెరికా మరో నిర్ణయం తీసుకోనుంది. ఇందులో భాగంగానే హెచ్-1బీ వీసాదారుల వేతనాల పెంపునకు సంబంధించి కార్మిక శాఖ కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే హెచ్-1బీ వీసాదారుల కనీస వార్షిక వేతనం 14వేల డాలర్లకు చేరుకునే అవకాశం ఉంది. అమెరికన్లతో పోలిస్తే విదేశీ ఉద్యోగులకు వేతనం విషయంలో భారీ వ్యత్యాసం ఉంటోందని, దీనివల్ల చౌకగా లభించే ఉద్యోగులకే కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని సుదీర్ఘంగా ఆందోళనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అగ్రరాజ్య అధికారులు కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చారు. ప్రస్తుతం అమెరికాలో స్థానిక ఉద్యోగులతో పోలిస్తే హెచ్-1బీ వీసాదారులు సగటున 10,191 డాలర్లు తక్కువగా వార్షిక వేతనం అందుకుంటున్నారు. ముఖ్యంగా కంప్యూటర్, ఐటీ రంగాల్లో ఈ వ్యత్యాసం మరింత ఎక్కువగా ఉంది. వాస్తవానికి ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన ప్రతిభావంతుల కోసం హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌ను తీసుకొచ్చారు. కానీ, అందుకు భిన్నంగా కొన్ని కంపెనీలు ఈ వీసాను దుర్వినియోగం చేసి తక్కువ వేతనం తీసుకునే ఉద్యోగులను విదేశాల నుంచి నియమించుకుంటున్నాయనే ఆరోపణలున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో జారీ అయిన హెచ్-1బీల్లో 63శాతం ఎంట్రీ లెవల్ ఉద్యోగస్థులే ఉన్నట్లు కార్మికశాఖ గణాంకాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే వేతన పెంపు ప్రతిపాదనలు చేసినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. అధ్యక్షుడి సంతకం తర్వాత ఈ ప్రతిపాదనలు అమల్లోకి వచ్చే అవకాశాలున్నాయి. కార్మిక శాఖ ప్రతిపాదనల ప్రకారం నాలుగంచెల వేతన వ్యవస్థలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఎంట్రీ లెవల్ ఉద్యోగాలకు కనీస వేతనం 34శాతం, లెవల్ 2 వారికి 52శాతం, లెవల్ 3 ఉద్యోగులకు 70శాతం, లెవల్ 4 ఉద్యోగులకు 88శాతం మేర పెంచాలని అగ్రరాజ్యం భావిస్తోంది. ఈ ప్రతిపాదనలతో హెచ్-1బీ వీసాదారుల సగటు వార్షిక వేతనం 14వేల డాలర్ల మేర పెరిగే అవకాశం ఉంది. దీంతో విదేశీ ఉద్యోగులను నియమించే కంపెనీలు ఏటా 6.56 బిలియన్ డాలర్ల వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. ఎ-1బీ ఉద్యోగులు కీలకమైన నైపుణ్య లోపాలను భర్తీ చేస్తారని, మార్కెట్‌కు పోటీగా ఉండే వేతనాలను పొందుతారని వ్యాపార సంస్థలు వాదిస్తుండగా, ఔట్‌సోర్సింగ్, స్టాఫింగ్ సంస్థలు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని, మార్కెట్ ధరల కంటే తక్కువ వేతనాలకు ఎంట్రీ లెవెల్ లేదా మధ్య స్థాయి ఉద్యోగాలను భర్తీ చేస్తున్న సందర్భాలను విమర్శకులు ఎత్తి చూపుతున్నారు.




# విమానయానానికి వార్ సెగ ఈ సమ్మర్‌లో 10% తగ్గనున్న సర్వీసులు




భారతీయ విమానయాన రంగంపై పశ్చిమాసియా సంక్షోభం ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో ఇప్పటికే గల్ఫ్ దేశాలకు దేశీయ విమానయాన సంస్థలు 72 శాతం సర్వీసులను తగ్గించేశాయి. దాదాపు నెల రోజుల క్రితం ఫిబ్రవరి 28న వార్ మొదలవగా.. అప్పట్నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు విమానాలు నడుపుతున్న భారతీయ సంస్థలు ప్రతి నాల్గింటిలో సుమారు మూడింటిని రద్దు చేశాయి. ఈ నేపథ్యంలో ఈసారి సమ్మర్ లోనూ విమానాల సంఖ్యను తగ్గించేయనున్నాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విడుదల చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం.. మార్చి 29 నుంచి అక్టోబర్ 24 వరకు దేశీయంగా వారానికి 23,049 విమానాలే నడువనున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో నడిచినవి 25,610గా ఉన్నాయి. దీంతో ఈ ఏడాది 10 శాతం (2,561 విమానాలు) రద్దీ తగ్గనున్నది. ఈ మేరకు డీజీసీఏకు చెందిన ఓ సీనియర్ అధికారి స్పష్టం చేశారు.

## ఎందుకీ పరిస్థితి?

ఈ ఏడాది మార్కెట్‌లో అనిశ్చిత పరిస్థితి అధికంగా ఉన్నదని విమానయాన సంస్థల వర్గాలు పీటీఐతో పేర్కొన్నాయి. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల నడుమ ఈసారి దుబాయ్ తదితర గల్ఫ్ ప్రాంతాలకు విమాన సర్వీసులు బాగా తగ్గిపోయాయి. అలాగే అమెరికా-ఇజ్రాయెల్ దేశాలకు మద్దతుగా ఉంటున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు చేస్తున్నది. దీంతో అక్కడ ముడి చమురు ఉత్పత్తికి బ్రేక్ పడింది. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల్ని ఎగదోస్తుండగా.. విమానాల నిర్వహణ వ్యయం ఒక్కసారిగా పెరిగిపోయింది. ఫలితంగా టిక్కెట్ రేట్లను పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇవన్నీ కూడా చాలామంది సమ్మర్ టూర్లను ప్రభావితం చేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ ఉద్యోగులు చెప్తున్నారు. ఇందుకు తగ్గట్టే విమాన సర్వీసుల సంఖ్యనూ తగ్గించేందుకు విమానయాన కంపెనీలు నిర్ణయించాయి. వచ్చే నెల ఏప్రిల్ నుంచి రోజూ దాదాపు 2వేల విమానాలను నడపాలని ఇండిగో భావించింది. అయితే ఇప్పుడు మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల దృష్ట్యా పునరాలోచనలో పడింది. పెరుగుతున్న ఇంధన ధరలు, పడిపోతున్న రూపాయి మారకం విలువ కూడా విమానయాన రంగంపై ఒత్తిడిని పెంచుతున్నాయి.

## ఎయిర్‌లైన్స్‌కు ట్రిపుల్ షాక్

పశ్చిమాసియా సంక్షోభంతో ఎయిర్‌లైన్స్‌కు మూడు రకాలుగా నష్టం వాటిల్లుతున్నది. ఒకటి పెరుగుతున్న ఇంధన ధరలైతే, మరొకటి యుద్ధం కారణంగా ఆయా దేశాలు తమ గగనతలాలను మూసివేయడం, ఇంకొకటి రూపాయి నష్టాలు. పెరిగిన ఇంధన ధరలతో ప్రయాణికులు చార్జీల భారం మోపాల్సి వస్తుండటంతో వ్యాపారం దెబ్బతింటున్నది. అలాగే వివిధ దేశాల్లో గగనతల ఆంక్షలతో ఆయా మార్గాల్లో గమ్యస్థానాలను చేరాలంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తున్నది. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలకు పతనమవుతుండటం కూడా ఎయిర్‌లైన్స్‌కు మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతున్నది. ఎయిర్‌క్రాఫ్ట్ లీజులు, నిర్వహణ వ్యయం, విడిభాగాల కొనుగోలు, విదేశీ సిబ్బంది వేతనాల చెల్లింపులు వంటి డాలర్ ఆధారిత ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయని ఎయిర్‌లైన్స్ లబోదిబోమంటున్నాయిప్పుడు.

## ఏప్రిల్ 1 నుంచి మొదలు..

పెరుగుతున్న చమురు ధరల ప్రభావం.. ఏప్రిల్ 1 నుంచి విమానయాన ఇంధన (ఏటీఎఫ్) ధరల సవరణల్లో కనిపించవచ్చని భారత పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అంటున్నారు. ఆర్థికపరంగా ఈ సంక్షోభం పూర్తి ప్రభావం ముందుముందు ఉంటుందని ఉద్యోగులనుద్దేశిస్తూ ఎయిర్ ఇండియా సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ చేసిన వ్యాఖ్యలు.. కొలువుల్లో కోతల సందేహాలను రేకెత్తిస్తున్నాయి. మొత్తానికి గల్ఫ్ యుద్ధం దెబ్బకు మరిన్ని విమానాలు రద్దయ్యే వీలు లేకపోలేదన్న అభిప్రాయాలే ఇండస్ట్రీ నుంచి వ్యక్తమవుతుండటం గమనార్హం. గత నెల ఫిబ్రవరి 28 నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన ప్రతి నాలుగు విమానాల్లో మూడింటిని రద్దు చేసిన భారతీయ విమానయాన సంస్థలు. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్ కంపెనీలు దాదాపు 2,400 విమాన సర్వీసులను రద్దు చేసినట్టు అధికారిక గణాంకాలు చెప్తున్నాయి.

# మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిస్ఫూర్తితో పేదింటి పెళ్లికి 20వేల పెళ్ళికానుక



**ఆదోని,మార్చి31.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పరిధిలో పెద్ద తుంబలం గ్రామం స్థానిక నివాసం ఉంటున్న. గవిగట్టుతిమ్మక్క మనవరాలు వుసేనమ్మ పేదింటి అమ్మాయి వివాహానికి అండగా నిలుస్తూ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో స్థానిక వైయస్సార్సీపి కాంట్రాక్టు బసవరాజ్ ముందుకు వచ్చారు. ఆర్థిక ఇబ్బందులతో పెళ్లి నిర్వహణలో ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి చెందిన యువతి వివాహానికి పెళ్లి కానుక 20000వేల రూపాయలు కిట్‌పెళ్లి నగదు ఖర్చులకు 5000 రూపాయలు కానుకగా అందజేసి మానవత్వం చాటుకున్నారు.అనంతరం వైఎస్ఆర్సిపి కాంట్రాక్ట్ బసవరాజు మాట్లాడుతూ సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాల వారికి తోడుగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చూపిన మార్గంలోనే తాము ఈ సహాయం అందిస్తున్నామని తెలిపారు. పేదకుటుంబాల అమ్మాయిల పెళ్లిళ్లలో ఎదురయ్యే భారాన్ని తగ్గించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1.వ వార్డ్ మహ్మద్ పేదింటి వధువు కుపెళ్లి కానుక 1000 రూపాయలు, వైయస్సార్సీపి నాయకుడు హరున్ వధువుకు పెళ్లి కానుక1000 రూపాయలు వైయస్సార్సీపి నాయకుడు నాగరాజ్ గౌడ్ 50 కేజీలు సన్న రైస్ బియ్యం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. లబ్ధిదారుల కుటుంబం సభ్యులు లో ఆనందం వ్యక్తం చేస్తూ తమ కష్ట సమయమలో అండగా నిలిచిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఇలాంటి స్ఫూర్తిదాయక చర్యలు సమాజంలో సేవ భావాన్ని పెంచుతావని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ గ్రామవైస్ సర్పంచ్ కరేపాకు తిక్కయ్య, వోన్నూరు వలి, సలాం, శివయ్య,ఆల్లప్ప, కే రామిరెడ్డి, వీరారెడ్డి, చిన్నన్న, చిన్న హనుమంత రెడ్డి, పూజారి పెద్ద హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎస్టిమేషన్ కమిటీ సభ్యుడుగా ఎన్నికైన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని సన్మానించిన రెడ్యశీ సోదరులు



**దువ్వూరు,మార్చి31.అక్షరటైమ్స్:-** స్వామి శ్రీ వివేకానంద సూక్తులు పుస్తకాన్ని రెడ్యం ఎంపీకి బహుకరించి నిరంతర కృషీ వలుడు, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే యోధుడు కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డిని పార్లమెంట్ ఎస్టిమేషన్ కమిటీ సభ్యుడిగా కీలక పదవికి ఎంపిక చేశారు. ఆ మేరకు సోమవారం సాయంత్రం పార్లమెంట్ లో బులిటెన్ విడుదల చేశారు.పార్లమెంటు ద్వారా అభివృద్ధి కోసం చేసే ఖర్చు, వ్యయాల వివరాలను ఎంపీ అవినాష్ పరిశీలిస్తారు.ఆ మేరకు.. పార్లమెంట్ ఎస్టిమేషన్ కమిటీ సభ్యుడుగా ఎన్నికైన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని దువ్వూరు మండలం, చల్లబసాయ పల్లెలో మంగళవారం ఉదయం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి,వైఎస్ఆర్సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యశీ చంద్ర శేఖర్ రెడ్డి లు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పట్టు కండువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం స్వామి శ్రీ వివేకానంద సూక్తులు పుస్తకాన్ని రెడ్యశీ బహుకరించారు.పుస్తకాన్ని మీరు రోజు 3,4 సూక్తులు చదవాలని రెడ్యశీ కోరగా తప్పక చదువుతానని ఎంపీ అవినాష్ తెలిపారు. ఈ సందర్భంగా రెడ్యశీ మాట్లాడుతూ... ఈ పదవి అవినాష్ కు వన్నె కాదని, అవినాష్ నే పదవికి వన్నె అని, ఈ పదవికి అవినాష్ సంపూర్ణంగా న్యాయం చేస్తారని రెడ్యశీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మాజీ శాసనసభ్యుడు, వైఎస్ఆర్సిపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



**కాశినాయన,మార్చి31.అక్షర టైమ్స్:-** కాశినాయన మండలం మిద్దెల గ్రామనికి చెందిన బుసిరెడ్డి శివ నారాయణ రెడ్డికి తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని రవీంద్రభారతి 1 వ అంతస్థులో ఉండే హాలు నందు మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడప గాండ్ల డా చక్రవర్తి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవనామ ఉగాది పురస్కారాలు వైభవంగా నిర్వహించారు ఇందులో భాగంగా స్వచ్ఛందంగా మూడు దశాబ్దాల నుండి సేవలు అందిస్తున్నందుకు ఆధ్యాత్మికంగా సామాజికంగా ప్రజలతో కలిసి పని చేస్తున్నందుకు విశ్రాత కలెక్టర్ శ్రీ లక్ష్మీకాంతం, ఎం వి రావ్ ఫౌండేషన్ అధినేత లీలా మోహన్ కృష్ణ, మాజీ కేంద్రమంత్రివర్యులు వేణుగోపాలాచారి , విశ్రాంత జడ్జి మాల్యాద్రి , న్యూ కంబాల శివ లీలారెడ్డి, సురభి శంకర శర్మ అష్టావధాని చేతులమీదుగా ఉగాది జాతీయ సంస్కృతి గౌరవ పురస్కారం 2026 కు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు అందుకున్నారు. పురస్కారం అందించినందుకు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి యాదవ్ కి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేసిన బి యస్ నారాయణరెడ్డి ఉగాది పురస్కారం అందుకున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఉపాధ్యాయులు తాలూకా గిద్దలూరు తాలూకాలోని అభిమానులు ఎన్జీవో సంఘ సభ్యులు అభినందించారు

# కలసపాడు లో ఘనంగా జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కలనపాడు,మార్చి31.అక్షర టైమ్స్:-** కలసపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో 1990- 95 మధ్యకాలంలో ఆరు నుండి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కలసపాడు బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది .ఈ సమ్మేళనానికి సుమారు 90 మంది పూర్వ విద్యార్థిని, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు బి. సిద్దయ్య సార్,మాల కొండయ్య సార్, ఎం.యేసు దాసు సార్, డ్రిల్ మాస్టర్ మాలకొండా రెడ్డి సార్, మరియు హమీద్ సర్, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువులను వైయస్సార్ విగ్రహం సర్కిల్ నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు మేళ తాళాలతో ఊరే గింపుగా తొడుకొని రావడం జరిగింది.అనంతరం విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు. తదనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించడం జరిగింది. అలాగే స్వర్గస్తులైన గురువులకు, మిత్రులకు నివాళులర్పించడం జరిగింది. పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. అనంతరం గురువులను సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమం అనంతరం పాఠశాలకు 20వేల రూపాయల విలువైన మూడు టేబుల్ లను సమర్పించడం జరిగింది. అలాగే ఈ బ్యాచ్ నుండి కొంత మొత్తాన్ని స్కూల్లో చదివే పిల్లల కోసం కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్. ప్రసాద్, బి వి కృష్ణారావు ,పి .కిరణ్ కుమార్, డి నాగరాజ, ఆర్. గురయ్యా ,జి. లక్ష్మిరెడ్డి టి.నాగార్జున రెడ్డి ,కే. బ్రహ్మానంద రెడ్డి చంద్రకళ, లక్ష్మీదేవి, జిన్నెమ్మ , పద్మావతి తదితరులు పాల్గొనడం జరిగింది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar,Tadipatri -515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,AnantapurDistrict,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com